కలువచేరి రామ శతకము

13276

శ్రీరస్తు.

కలుషనిర్ధామశతకము

బ్రహ్మశ్రీ పాలపూఁకుల

బాలబ్రహ్మాచార్యులుగారిచే

రచింపబడి

శంషాబాద్ నందు బ్రకటిం [illegible]

దుగ్గిరాల

ప్రబోధినీముద్రణశాలయందు

బ్రహ్మశ్రీ నడ్డపాటి నిరంజనశాస్త్రిగారిచే

ముద్రింపబడినది.

1914.

శ్రీ

శ్రీ సీతా రామచంద్రాయనమః

కలుషవిరామశతకము.

కం. శ్రీరమణీవర శుభకర । సూర్యోత్తము కోటితే
జ ♦ సుందరరాజా । కోరితిమిమను నేనిప్పుడు ।
కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧

కం. శ్రీరఘురామా సిరతము । గారవమున మీదు
పాద ♦ కంజము దలతుర్ । గారా శ్రీహరి శ్రీ
ఘము । కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా.

కం. శ్రీరామా కరిరక్షక । దూరముగ నొనర్చ్చునాదు ♦
దురితములెల్లన్ । సారసపత్ర సునేత్రక । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. 3

కం. శ్రీరామా హృదయేశ్వర । సాక్షాత్కునే వేడుచుం
దు ♦ సారసనేత్రా । నీరా వేగమె రారా । కారు
ణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా ౪

కం. శ్రీరవికులాబ్ధిశీలా । నేరని నేనేమిచేయ ♦ నేర్పె
దనయ్యా । నారాయణాయని తలంచెద । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౫

కం. శ్రీరామా పాపాఘవిహారి । నారాయణ విష్ణుదే
వ ♦ నాకేశనుతా । శారదనీరదనిభతను ।
కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౬

కం. శ్రీరఘునందన నరహరి । ధీరా రవికోటి తేజ ♦ ది
వ్యవిరాజా । శూరా నీకేమొక్కెద । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౭

కం. శ్రీగుణ్యశ్రీకృష్ణా । గారుడకేతనదయాబ్ధి ♦ గాం
భీర్యనిధీ । నాకెకు నుము రక్షింపుము । కారు
ణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౮

కం. శ్రీరమణా నీపదముని । నార్తాతిని స్త్రీని జేసి ♦ న
ట్లోయయ్యా । నాకీతి నన్ను జేయవె । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౯

కం. శ్రీరవిచంద్రవిలోచన । శౌరీ యజ్ఞజనక శూర ♦
శర్వాణీనుతా । హరిహరి యనుచును బిలచితి
కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౦

కం. శ్రీరామా సీతాపతి । ధీరా వైకుంఠవాస ♦
దేవాధీశా । మారాధక మనుగావవె । కారు
ణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౧

కం. శ్రీరమణీ గవృనెప్పుడు । నారాయణ యనుచునే
ను ♦ నాత్మదలంతును । యేరీతి నైనగావవె । కా
రుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౨

కం. శ్రీరంగా విశ్వంభర । దూరంగా జేయబోకు ♦
దుర్మదనాశా । పారమ్యత । మము బ్రోవవె
కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౩

కం. హరి విశ్వకర్మయీశ్వర । ధరసృష్టి స్థితిలయాది ♦
దైవము నీవే । మొరవిని మమ్ముల బ్రోవవె ।
కరుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౪

కం. నారాయణ నీనామము । పారాయణ జేతుమె
ప్పుడు ♦ పరిపరివిధములను । రారా రవివంశో త్తమ
కారుణ్య గుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౫

కం. ధారుణిపతి నీవేయని । కోరితినో వనజనాభ ♦
కోరగాన హరి । చేరిక మోక్షము లియ్యవె । కా
రుణ్య గుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౬

కం. వరవిశ్వకర్మహరిహర । ధరనుతసర్వేశ యీశ ♦ దా
నవనాశా । సరసిజనేత్రా ప్రముక్తిద । కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౭

కం. గిరిజానుత సర్వేశ్వర । ధరధర సుగుణైకపాల ♦
ధార్మికశీలా । సరసిజలోచనరూపా । కరుణాసు
గుణాభిరామ ♦ కలుషవిరామా ౧౮

కం. నీరేజనాభ రక్షక । మీరేకద మాకుదిక్కు ♦ మ్రు
డమిత్రహారీ । రారా మురహర మ్రొక్కెద ।
కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౯

కం. కరిరక్షక దామోదర । సురగణ సద్భక్తపాల ♦
స్ఫురదురుశీలా । బిరుదిక నీకేతగు భళి । కరుణా
సుగుణాభిరామ ♦ కలుష విరామా. ౨౦

కం. ఓరాఘవ దశరథసుత । మీరేగతి హరిముకుం
ద ♦ మేదినిపోషక । రారా మొరవినిశీఘ్రము
కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౧

కం. పరుగెత్తి కరిని గాచిన ♦ కరిరిపుసంహార శూర ♦ క
రిచెల్వ హారీ । త్వరగను రావెందుఁకో । క
రుణాసుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౨

కం. క్షీరాబ్ధిశయన కేశవ। ధారాధర నీలభాస ♦ ధ
ర్మనివాసా । యేరా మొకమిటుఁ జూపర కా
రుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౩

కం. సర్వేశ్వర శ్రీమంతా । నిర్వాణ సమూహమెల్ల
నినుదలచిరివో । నిర్వాహక జగదీశా । గర్వా
దికదంబభీమ ♦ కలుషవిరామా. ౨౪

కం. నారుల చీరెల నెత్తుక । చేరితివో చెట్టుమీద ♦
శ్రీనాథ హరీ। వారల రక్షించిన వర । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౫

కం. ఆహూఢిగ సద్బ్రాహ్మణు । చేకెడు నటుకులను
దెచ్చి చేతికి నీగా । దీరని ద్రవ్యంబొసగిన । కా
రుణ్య గుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౬

కం. గోర్ధన ప్రమధాదులు । శౌర్యశౌరీయటంచు ♦
శరణని నపుడే । వారలకపవర్గంబిడు । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౭

కం. ఆర్యాపతినాతమాధన। సూర్యార్బుధకోటి తేజ ♦
సుగుణవిరాజా। ధైర్యోత్సాహాదికస । త్కార్య
చరణాభిరామ ♦ కలుషవిరామా. ౨౮

కం. పారాశర్యముఖర్షులు । పారిషదులు సన్నుతించి ♦
పరమాత్మనీ । పారమ్యతఁ గనుగొనరే । కా
రుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౯

కం. శ్రీరక్షాకమలాక్షా । సారప్రతిపాలదక్ష ♦ సాధ్వీ
రక్షా । ధీరారి మదవిపక్షా । కారుణ్యగుణాభిరా
మ ♦ కలుష విరామా. ౩౦

కం. కోరిరి సద్భక్తులు నిను। మీరిరిఋషిగణములెల్ల
మీనామముచే । జేరిరపవర్గమునకుఁ । గారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౩౧

కం. హరి నీవే మాతృపితృవు । గురుడైవముసోదరు
డవు ♦ గుణమణివీవే । దురితము నొంచక ప్రోవవె క
రుణా సుగుణాభిరామ కలుషవిరామా. ౩౨

కం. రారాగజేంద్రరక్షక। రారా నన్నేలుట కవసగ ♦ రారముకుందా। రారాసద్విజపోషక। కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. 33

కం. కీర్తనజేసెద లక్ష్మీ। భర్తా గోవిందరామ ♦ భగవంత జగత్కర్తా కరిరక్షకహరి। కర్తృత్వగుణాభిరామ ♦ కలుషవిరామా. 34

కం. నారదగానవిలోలా। శ్రీరాధా భర్తవీవె ♦ శ్రీకరముగ నో శూరా కంసధ్వంసా। కారుణ్యగుణాభిరామ ♦ కలుష విరామా. 35

కం. అర్కార్బుద శతతేజా। తర్కము లెందుకొరకయ్య ♦ దరిసీవనినర। తర్కజ్ఞాననిధీ సిష్కర్కశ సుగుణాభిరామ ♦ కలుషవిరామా. 36

కం. ధరగురువర సర్వేశ్వర।నరహరివికచాంబుజాత ♦ నయనద్వంద్వా। గురుడవె త్రైలోక్యములకు। కరుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. 37

కం. సరగున రావెందుకుసే।బిరబిర బిల్వగను వేగ♦బిడియముగాదా। త్వరగను బరుగెత్తుచుయూ కరుణా సుగుణాభిరామ కలుషవిరామా. 38

కం. వేరే వేలుపు నేడసు।మీ రేగతియనుచుమహాత్మా♦ మేదిని హరి వారధిరా రక్షణశేయవె। కారుణ్య గుణాభిరామ ♦ కలుషవిరామ. 39

కం. పురుషోత్తమ దాశరథీ। పరుడను నేగానసీదు♦
భక్తులలోనక। వరసగ నుంటిని। గావవె కరుణా
సుగుణాభిరామ♦కలుషవిరామా. ౨౦

కం. సురసన్నుత గోవిందా।నరహరి యాక్రూరవరద♦
నారదవినుతా।సరసిజనేత్రా మ్రొక్కెద।కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౧

కం. ఏరా గోపికుమారా। మేరా నామాలు వినవు♦ మే
లంటానా।శూరా వేగమె రారా। కారుణ్య గుణా
భిరామ ♦ కలుషవిరామా. ౨౨

కం. వారిధి గట్టించియు బలి।శూరుడౌ నొంచిన మహా
త్మ ♦ సుత్రామముఖా।ద్యారాధితపదయుగళా।
కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౩

కం. నీరజనాభ యుపేంద్రా।వారిజలోచన మహాత్మ♦వా
గీశనుతా।చేకొనగ వచ్చి బ్రోవవె। కారుణ్యగుణాభి
రామ ♦ కలుషవిరామా. ౨౪

కం. ఏరా కఠినము లెందుకు।వీరా నీచరణ మిపుడు♦వి
డువగ లేనో।ధీరా ననురక్షింపవె।కారుణ్యగుణా
భిరామ ♦ కలుషవిరామా. ౨౫

కం. పరమేశ్వర దామోదర।సురవినుతా భవవినాశ♦
సుగుణనివేశా।శరణంటిని గరుడధ్వజ। కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౬

కం. సారంబే నీనామము ♦ దూరంగా పాపమెల్ల ♦ ధూ
ధూ శైపోవుర్। ఓరంగా యనినంతన్। కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౭

కం. హరి మాధవ నందసుతా। సురసేవిత పంకజాక్ష ♦
సుభగా కృష్ణా। పరమాత్మా శుభకర శ్రీ। కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౮

కం. మరియును హరిహరియనుచును। మరువక నా మ
దిని నెప్పుడు ♦ మానక తలతున్। సురసేవిత మము
కావవె। కరుణాసుగుణాభిరామ ♦ కలుషవిరామా.

కం. గురు విశ్వకర్మసురనుత। ఇరువుగ మమునేలినట్టి ♦
యీశుడవీవే। మరుజనక మాధవాచ్యుత। కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౩౦

కం. త్వరితను గరాగదే నీ। చరణములనుబట్టి నేను ♦ శ
రణందును శ్రీ। పరమేశ్వర సీతాపతి। కరుణాసు
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౩౧

కం. ధూర్జటినుత గోవిందా। యర్జున సారథిమహాత్మ ♦
యరుదేరగదే। దుర్జను నాశననాబలు। కర్జమ్ముల
నెల్లనోమ ♦ కలుషవిరామా. ౩౨

కం. ఓ రాఘువ కమలాపతి। ఏరీ నీ సాటివేల్పు ♦ నీజగ
మందున్। మీరే నన్నికబ్రోవను। కారుణ్యగుణాభి
రామ ♦ కలుషవిరామా. ౩౩

కం. హరి నన్ను గావవేందుకు।స్మరియించని లేక నేను
పాపాత్ముడగానా। మొరవినరాదా గొబ్బున।కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౫౪

కం. త్వరితగతివచ్చియిప్పుడు।దురితమ్ముల నెల్లఁగాపి ♦
త్రోసన సెందుగా।తరుగని పుణ్యము లొసగవె।క
రుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౫౫

కం. ఓ రామా రామా యని।పేరున నే బిల్వలేద ♦ నే
దనుగాదా।నీరూపుఁజూప వేందుకు।కారుణ్యగుణా
భిరామ ♦ కలుషవిరామా. ౫౬

కం. పరమ దయానిధి మాధవ।పరమేశ్వర పతితపావ
భక్తనివేశా।వరమిక మోక్షం బియ్యవె।కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా ౫౭

కం. గరళముకుచములనింపిన।తరుణి నొక దుష్టను జంపి
తక్షణమందే।స్థిర తేజమ్మున వెలిగెడి।కరుణా సు
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౫౮

కం. గిరిజాసుత దశరధసుత। వరమడిగెద మోక్షము
పుడు ♦ వారిజనాభా।శరణిక శీఘ్రంబియ్యవె।క
రుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౫౯

కం. పారాయణ జేసెద నే।నారాయణ యనుచు నె
పుడు ♦ నామదిలోనన్।ధీరా నమ్ముగ రక్షింపవె ♦
కారుణ్య గుణాభిరామ ♦ కలుషవిరామా. ౬౦

కం. అరిబాపి మకరిజంపిన । సరసుడ వేదండరక్ష ♦ సర
సీజాక్షా । దురితము బాపవె యిందుకు । కరుణా సుగు
ణాభిరామ ♦ కలుషవిరామా. ౬౧

కం. హరివిష్ణు కృష్ణ కేశవ । పురుషోత్తమ బ్రహ్మజనక
భూసురవినుతా పరిపాలనము జేయవె । కరుణా సు
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౬౨

కం. గారాంతరపేక్షులలోత్తమ । రారాజులు నిన్ను దలచి ♦
రాజ్యము లేలరె । శ్రీరామ యనుచుఁ దలచిరి
కారుణ్య గుణాభిరామ ♦ కలుషవిరామా. ౬౩

కం. దుర్మార్గుల సంఘము । నిర్మూలము జేసినట్టి నిష్ఠు
లాత్మనా । కర్మవిపాకము జేయవె । కార్ముకహస్తా
భిరామ ♦ కలుషవిరామా. ౬౪

కం. హరి నీ చిత్రము తెంచను । హర పరమేష్ఠులకు నైన ♦
వలవి గలుగునే । సురసంఘరక్ష మోక్షద । కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౬౫

కం. ఘోరంబగు శకటంబును । దూరంబుగ గూలఁదన్ని ♦
తోలగనహరి నీ । చారిత్రము లే చిత్రము । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౬౬

కం. నారాయణ శ్రీనాథా । యేరీతిగ బ్రోచు టెల్లొ ♦ యె
రుగక జాలిఁ బిరుసి సేయువెట నార్దన । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౬౭

కం. అర్జున కారకే సేచితి । దుర్జనభంజన మురారి ♦ గుః
ఖార్గిహారా । ఊర్జితముగ సపవర్గపు । కర్జమ్ముల నె
ఱ్ఱనిన్నుగ ♦ కలుషవిరామా. ౧౮

కం. సురవైరి పవనరూపుగ । దురగంసుడు బంపినట్టి ♦ దు
ష్టాసురునిక్ । కరములచే గూల్చితివో । కరుణా సు
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౯

కం. అరమరలేకను దలచితి । శరణంటిని గావుమంటి ♦ సర
సుడవంటిక్ । మొరవినుమయ్యా జనార్దన । కరుణాను
గుణాభిరామ ♦ కలుష విరామా. ౨౦

కం. మిర్రాటితినా నీవచనము దూరితినా మునుల సఖుల ♦
దుర్మార్గులలో । జేరితినా హరి ధ్యానా । కారుణ్య
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౧

కం. పరమాత్మా ముక్తిపతీ । గురుడవు విశ్వప్రభావ ♦ గు
రుతుగ ధరలో । హరిహర విరించిజనకా । కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౨౨

కం. దురితాత్ము శకటదైత్యుని । కరములచేజీరి వేగ ♦
కలుషము లడగక్ । త్వరగను వధజేసితివో । కరు
ణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. 23

కం. కూరాత్మమూఢచిత్తుసి । నారక పశువైననన్ను ♦
నాలుకతో । నారాయణ యనిపించవె । కారుణ్యగు
ణాభిరామ ♦ కలుషవిరామా. ౨౪

కం. హారిసికు నష్టభార్యలు। తరుణులు షోడశసహస్ర॥ తతిని భిలమ్ముల్। పరిపూర్ణత రమియించిన। కారుణ్యగుణాభిరామ ॥ కలుషవిరామా. ౭౫.

కం. అరవిందలోచనామృత। యరసముతో గావవే మి॥ యమకేంద్రనుతా। సరసుని పగిదిగ జేయవె కరుణా సుగుణాభిరామ ॥ కలుషవిరామా. ౭౬

కం. అర్పించెద దండంబులు। నేర్పుము సద్బోధలిపుడు నేమముగానే। తీర్పుము దుర్దోషంబుల। కార్పణ్యమ్ము ద్రోయవేమ ॥ కలుషవిరామా. ౭౭

కం. శర్వాణీశ సుసన్నుత। గీర్వాణ సమూహమేల్ల॥ గిరిధరకృష్ణా। నిర్వాహాక మొనరింపవె। గర్వాపహ కాభిరామ ॥ కలుషవిరామా. ౭౮

కం. నారికి చీరెల నొసగిన। ధీరా సర్వేశ యీశ॥ ధృతవిశదయనా నారీతి మోక్షమియ్యవె। కారుణ్యగుణాభిరామ ॥ కలుషవిరామా. ౭౯

కం. నోమన నఖిలప్రపంచము। భారముగా జూపినట్టి॥ బ్రహ్మవు నీయా। కార మెరుంగగ వశమే। కారుణ్యగుణాభిరామ ॥ కలుషవిరామా. ౮౦

కం. క్రూరుండగు దశకంఠుని। జేరినవారలనునొంచి॥ శీఘ్రముగానే। నారిని తెచ్చితివౌ కద। కారుణ్యగుణాభిరామ ॥ కలుషవిరామా ౮౧

కం. పరకాంతల దల్లియనుచు। పురుషుం డెవ్వైన గాని ♦
పూనికతో నీ। ధరలో జూచిన మోక్షము। కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౮౨

కం. హరి నీవె దిక్కు మునులకు। హరినాథునకు నీవు
దిక్కు ♦ నాకైనన్। హరి నీవె దిక్కుకా। కరు
ణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౮౩

కం. ఘోరాసుర సోమకుని [illegible] ఘటించిన
ట్టి ♦ మత్స్యాకారా। నీరూపమెఱుగ వశమె। కా
రుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౮౪

కం. సరి లేసి కూర్మరూపున। గిరి నెత్తిన మాధవుండ ♦
శర్వాణీనుతా। హరి శ్రీఘనుఁ ననుఁ బ్రోవవె। కరుణా
సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౮౫

కం. వరహావతారమెత్తియు। దురితమయుఁడైన స్వర్ణనే
త్రు ♦ దుష్టాసురునిన్। దెగని హతిఁ జేసితివా। క
రుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౮౬

కం. నరసింహాకారుడవై। సుర వైరీశ్వరుని చీల్చి ♦ శి
క్షించిన నీ। కరణి నెఱుగ వశమా నే। కరుణా సు
గుణాభిరామ ♦ కలుషవిరామా. ౮౭

కం. వరహరి వామనరూపము। ధరియించియు బలిని
వేగ ♦ ధరమూడడుగుల్। దరి లేక డగితివో గురు
కరుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౮౮

శ్రీ కలుషవిరామ శతకము.

కం. నరపతుల పెక్కు నాయకు।లిరవుల్ ఖండించినట్టి ♦ శిక్షాపర శ్రీహరి పరశురామనామున।కరుణా సుగుణాభిరామ కలుష విరామా. ౮౯

కం. సురకంటకుని దశకంధరు।శిరముల్ పడి చీల్చి వేగ ♦ సీతానాథుండ।చరణుడవై వెలసితివా। కరుణా సుగుణాభిరామ కలుషవిరామా. ౯౦.

కం. ఔరౌరా బలరామా।కారంబున ధర్మహాని గాకుండగ బాల్డిగుండవన ♦ వెలసితివట।కారుణ్యగుణాభిరామ కలుషవిరామా. ౯౧.

కం. పరకాంతా వ్రతములబో।జరిపినబుద్ధావతార ♦ సంయమి వినుతా।శరణాగతునను బ్రోవవె।కరుణాసుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౯౨

కం. ధర దుర్జనులను ద్రుంపను।గురుతుగ శ్రీ కలికిరూపు ♦ గోరికతో డగ।ధరియించినట్టి శ్రీహరి। కరుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౯౩

కం. నిరుపమ నక్రియ జూపుచు।సరగున మూర్ఛను గ్రహించు ♦ జననికి యశోద।స్వరమాత్మత్వము జూపితి।కరుణా సుగుణాభిరామ కలుషవిరామా.

కం. క్షీరము వెన్న ఘృతంబును చోరుండవై కొల్లవెట్టి ♦ చుగుణోపస్త్రీ।మారుండవై రమియించితి।కారుణ్యగుణాభిరామ ♦ కలుషవిరామా. ౯౪

కం. నరలోకము పాలించిన। ధరణీపాలుండ వీవె ♦ ద
లచెద హారినిఁ। మొరవిని మోక్షంబిడు త్వరక
రుణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౯౬

కం. శూరా విరించిజనకా। మారారాతికి నిన్ను తెలతు♦
మాధవదేవా। శ్రీరామా రావేటికి। కారుణ్య గు
ణాభిరామ ♦ కలుషవిరామా. ౯౭

కం. చేరెదు నటుకులు విప్రుఁడు। సారెకు నీపాలకేగి
నివ్వ♦ సరగున రాగా। మారక దర్శనమిచ్చితి। కారు
ణ్య గుణాభిరామ ♦ కలుషవిరామా. ౯౮

కం. దుర్మద రావణు సప్పున। చర్మము లేకుండ నొ
ట్టి చదిపిన జట్టి। మర్మము తెందుకు దీవిత। కాస్త
క హాస్త్రాభిరామ ♦ కలుషవిరామా. ౯౯

కం. అరిషడ్వర్గములను నే। నరుదుగ నిశ్రుడ నగకున్న♦
నాత్మేశుడ నన్ ♦ దరిజేర్చ నీవె దిక్కుగ। కరు
ణా సుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౦౦

దారసుత ధనేషణలన్ దారిఁ గన లేక। జిక్కి
నాను గద్దయ్యా నేరేతి బ్రోచెదవో హరికారు
ణ్య గుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౦౧

సారతర వెళ్ళ కన్నెజుఁ డాయ శ్రీరామరు
ద్రగు♦యూచార్యులఁ। ధీరుడు బ్రహ్మాచార్యుడు
కారుణ్య గుణాభిరామ కలుషవిరామా ౧౦౨

కం కం. ధరణిని నీ శతకంబును । కరుణఁ విని చదివి నేని
కంసారి కృపా। చరణములిడు శుభచయములు
రుణాసుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౦౧

కం.: కం. పగపిశ్వర్ణజ సుగోత్రజు । డరయఁగ రచియించె
వేంకమాంబాత్మజుడౌ । నారసింహ శ్రీకర
కరుణాసుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౦౨

కం. కం. శ్రీరామ దివ్యమంగళ। నీ రాజనములను నిత్తు
నిత్య సహస్ర శ్రీ రాజిల్లఁగ । బ్రోవవె । కారు
ణ్యాసుగుణాభిరామ ♦ కలుషవిరామా. ౧౦౩

సంపూర్ణము